క్లుప్తంగా

గ్రంథాలయాన్ని వినియోగించుకోండి



చిత్రాలు గీయడంలో మెలకువలను నేర్పిస్తున్న చిత్రకారుడు శ్రీధరన్

గుంతకల్లుటౌన్: దసరా సెలవుల్లో విద్యార్థులు ప్రభుత్వ గ్రంథాలయాన్ని వినియోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రభుత్వ ప్రథమశ్రేణి గ్రంథాలయాధికారి పి.కమ్మన్న తెలిపారు. చదువంటే మాకిష్టం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రముఖ చిత్రకారుడు శ్రీధరన్ పిల్లలకు చిత్రాలను గీయడంలో మెలకువలను నేర్పించారు. సహ గ్రంథాలయాధికారిణి హేమలత పిల్లలకు క్రమశిక్షణ, పెద్దలపట్ల గౌరవం, నీతి కథలు, పద్యాలను, ట్యూటర్ సిరాజ్ ఇంగ్లిష్ భాషపై పట్టు ఎలా సాధించాలనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రంథాలయ సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

యోగి వేమన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

గుత్తి: గుత్తిలో ప్రజాకవి యోగి వేమన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వేమన సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కాలేజీలో శుక్రవారం వేమన సంక్షేమ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు జయరంగా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎన్నో పద్యాలు రచించి సామాజిక స్పృహను కలిగించిన గొప్ప మేధావి వేమన అన్నారు. యోగి వేమన జీవిత చరిత్ర భవిష్యత్ తరాలకు తెలియాలంటే వేమన విగ్రహాలు విరివిరిగా ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు వెంకటరామిరెడ్డి, రఘురామిరెడ్డి, విరూపాక్షిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి

యల్లనూరు: మండల కేంద్రంలోని పాత పేటలో సీసీరోడ్డు నిర్మాణానికి శనివారం జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ వర్షాకాలంలో పాతపేట ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం కింద సీసీ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. పంచాయతీరాజ్ జేఈ నరేంద్ర, కాంట్రాక్టరు రియాజ్, సచివాలయ కన్వీనరు జాఫర్ పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్లు



డిప్యూటీ సీఎంఈ సమక్షంలో కెమెరాను అందిస్తున్న డ్రైవర్లు జీవన్, డేవిడ్

గుంతకల్లుటౌన్: స్థానిక ఆర్టీసీ డిపో డ్రైవర్లు జీవన్‌బాబు, డేవిడ్‌రాజు నిజాయితీ చాటుకున్నారు. వివరాలు.. గురువారం గుంతకల్లు నుంచి బెంగుళూరుకు వెళ్లిన ఏపీ02 జడ్ 0351 బస్సులో అనంతపురం నగరానికి చెందిన ఆర్.భాస్కర్ అనే వ్యక్తి ప్రయాణించాడు. రూ.40 వేలు విలువ చేసే కెమెరా బ్యాగును బస్సులోనే మరిచిపోయి అనంతపురంలో దిగేశాడు. బ్యాగును గుర్తించిన డ్రైవర్లు శుక్రవారం రోజున సదరు ప్రయాణికుడు చిరునామా తెలుసుకుని స్థానిక ఆర్టీసీ డిపోలో డిప్యూటీ సీఎంఈ మోహన్, డీఎం నారాయణస్వామిల సమక్షంలో కెమెరా, బ్యాగును భాస్కర్‌కు అందజేశారు.

దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలి



గుత్తిలో మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరాం

గుత్తి: దసరా పండుగను రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం కోరారు. శుక్రవారం ఆయన ఎమ్మిగనూరు నుంచి తాడిపత్రికి వెళుతూ మార్గం మధ్యలోని గుత్తి ఆర్అండ్‌బీ బంగ్లాలో అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ వల్ల రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మన్ వీరాంజనేయులు, సీనియర్ నాయకులు శివయ్య, తొండపాడు శంకర్, పసుల నాగరాజు, లాలు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



కార్యక్రమానికి హాజరైన పార్టీ శ్రేణులు

తాడిపత్రిటౌన్: రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవంబర్ 1 నుంచి గ్రామాల్లో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ద్వారా టీడీపీ పాలన, ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న పనులను బేరీజు వేసి ప్రజలకు ఏ ప్రభుత్వం మంచి చేసిందో తెలియజేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మన ప్రభుత్వంలో అందిన సంక్షేమపథకాలను తెలియజేయాలన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత పెద్దపప్పూరు, యాడికి, పెద్దవడుగూరు మండలాలకు ముచ్చుకోట, చాగల్లు, యాడికి, రాయలచెరువు చెరువు ద్వారా తాగు, సాగునీటిని అందించామన్నారు. చీనీ, పత్తి రైతులకు పెద్ద ఎత్తున ఇన్సూరెన్స్ ఇప్పించిన ఘనత మనకే దక్కుతుందన్నారు. తాడిపత్రిలో మట్కా, పల్లెల్లో కక్షలు, కార్పణ్యాలు పెంచి జేసీ సోదరులు 30 ఏళ్ల రాక్షస పాలన సాగించారన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య మాట్లాడుతూ కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాతే తాడిపత్రి ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారన్నారు. జేసీ సోదరుల అరాచక పాలన నేడు లేదన్నారు. తాడిపత్రిలో స్వేచ్ఛగా బతకాలంటే వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించుకుందామన్నారు. గ్రామాల్లో విస్తృతంగా ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించి మన ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు రమేష్ రెడ్డి, పేరం స్వర్ణలత, చింతల వెంకటరమణ స్వామి ఆలయ చైర్మన్ మురళీప్రసాద్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దూదేకుల బాబయ్య, జెడ్పీటీసీ రమణమ్మ, మార్కెట్‌యార్డ్ చైర్మన్ హరినాథరెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిలర్ వేమనాథరెడ్డి, నాయకులు రవిప్రసాద్‌రెడ్డి, రంగనాథ్‌రెడ్డి, తాడిపత్రి కన్వీనర్లు కంచం రామ్మోహన్‌రెడ్డి, జావీద్, మండల కన్వీనర్ బోంబాయి రమేష్‌నాయుడు, అమర్‌నాథ్‌రెడ్డి, ఎద్దుల శరభారెడ్డి, ప్రజాప్రతినిధులు, జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే పాలన



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: జగనన్న ప్రభుత్వంలో ప్రజల ముంగిటకే పాలన వచ్చిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. చినపోలమడ గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, ఆర్బీకే భవనాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనలో గ్రామంలో ఏచిన్న సమస్య వచ్చినా అధికారుల కోసం మండల కేంద్రాలకు ప్రజలు పరుగులు తీసేవారన్నారు. కానీ నేడు గ్రామంలోనే కూత వేటు దూరంలో ప్రభుత్వ భవనాలు నెలకొల్పి సచివాల సిబ్బందిని ఉంచి ఉన్న గ్రామంలోనే సేవలు అందిస్తున్నారన్నారు. ఆర్బీకేల ద్వారా ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి నెలా 1న వలంటీర్ల ద్వారా ఠంచన్‌గా పింఛన్ అందుతోందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న జగనన్నను మరోసారి సీఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. సర్పంచ్ నాగేంద్రమ్మ, జెడ్పీటీసీ రమణమ్మ, తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ రంగారావు, ఏడీఏ చంగల్ రాయుడు, ఏఓ మహితాకిరణ్ , ఉపసర్పంచ్ పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్ర జయప్రదం చేయండి

- ఈ నెల 26న బుక్కరాయసముద్రంలో బహిరంగసభ
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి



మాట్లాడుతున్న ఏపీ ప్రభుత్వ సలహాదారు (విద్య) ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సామాజిక న్యాయం జరిగిందని, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, వాటిని వివరించేందుకు ఈ నెల 26 నుంచి చేపట్టే 'సామాజిక న్యాయ బస్సు యాత్ర'ను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (విద్య) ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం శింగనమల ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నగేష్ అధ్యక్షతన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథి ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సామాజిక వర్గాలకు సంక్షేమ పథకాలతో పాటు చట్టసభలు, నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట వేశారన్నారు. నియోజకవర్గంలో ఎంతో మందికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పదవులు వచ్చాయన్నారు. శింగనమల మండలంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, నాటక అకాడమీ చైర్‌పర్సన్‌గా, మైనారిటీ వక్ఫ్‌బోర్డు మెంబరుగా, మార్కెట్ యార్డు ఇలా అనేక పదవులు కేటాయించారన్నారు. సామాజిక న్యాయంపై ప్రజలకు వివరించడానికే బస్సు యాత్రలు చేపడుతున్నారన్నారు. రాష్ట్రంలోని మూడు రీజియన్లలో మూడు చోట్ల యాత్ర ప్రారంభమవుతుందన్నారు. రాయలసీమ రీజియన్‌కు సంబంధించి శింగనమల నియోజకవర్గం నుంచి బస్సు యాత్ర ఉంటుందన్నారు. 26వ తేదీ సాయంత్రం 4 గంటలకు బుక్కరాయసముద్రంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. నవంబరు 2 నుంచి 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు' కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. శింగనమల మండలం లోలూరు సచివాలయంలో నిర్వహించే ఈకార్యక్రమానికి మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు, కార్యకర్తలు, గృహసారథులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏపీ నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, ఎంపీపీ యోగేశ్వరి, డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్వీ నారాయణ, మైనారిటీ వక్ఫ్ బోర్డు జిల్లా మెంబర్ నూర్‌మహమ్మద్, వైఎస్సార్‌సీపీ నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బి.ఆశోక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయభేరి విజయవంతం చేయండి

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సామాజిక న్యాయభేరి బస్సు యాత్రను విజయవంతం చేయాలని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న నాయకత్వంలో కుల, మత, వర్గ రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి చేపడుతున్నారని తెలిపారు. ఈ నెల 26న రాష్ట్రంలో 3 చోట్ల సామాజిక బస్సు యాత్ర ప్రారంభమవుతుందని, ఇందులో భాగంగా బుక్కరాయసముద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మంత్రులు, ప్రజా ప్రతినిధులతో కలసి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సభకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. జెడ్పీటీసీ భాస్కర్, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సర్పంచ్ పార్వతి, మండల కన్వీనర్ అంకే నరేష్, సీనియర్ నాయకులు ఆలూరి రమణారెడ్డి, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, కొర్రపాడు భాస్కర్‌రెడ్డి, రాధా మనోహర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామగోపాల్, నాయకులు పూల నారాయణస్వామి, ముత్యాల శీన, మల్లికార్జున, రామచంద్రారెడ్డి, ముసలన్న, కొండమ్మ, చేపల రమణ, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

పెద్దవడుగూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఇన్‌చార్జ్ ఆర్డీఓ మధుసూదన్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు. అనంతరం నాగలాపురం వద్ద ఉన్న సోలార్ ప్లాంటును సందర్శించారు. ఈనెల 25న పెద్దవడుగూరులో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున టీటీడీ కల్యాణ మండపాన్ని పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకునేలా అధికారులతో చర్చించారు. తహసీల్దార్ నాగభూషణ, ఆర్ఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిరుత సంచారంపై ఆందోళన

యల్లనూరు: కూచివారిపల్లి, బుక్కాపురం అటవీ ప్రాంతంలో చిరుత సంచరిస్తోందని ప్రచారం జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కూచివారిపల్లి, బుక్కాపురం, కొడవండ్లపల్లి తదితర గ్రామాల్లో రాత్రిపూట జనాలు బయటకు రావడానికి జంకుతున్నారు. కూచివారిపల్లి అటవీ ప్రాంతంలో చిరుత కోసం జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రారెడ్డి రెండు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టారు.

సజావుగా 'ప్రజావేదిక'



ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

గుత్తి రూరల్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ప్రజావేదిక కార్యక్రమం సజావుగా జరిగింది. మండలంలో 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకూ రూ.8.19 కోట్ల నిధులతో ఉపాధి పనులు చేపట్టారు. వీటిపై మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో ఎస్ఆర్పీ, డీఆర్పీలు ఈ నెల 6 నుంచి 19 వరకూ సామాజిక తనిఖీలు చేశారు. ఈసందర్భంగా మండలవ్యాప్తంగా రూ.79.555 అవినీతి జరిగినట్లు తనిఖీ బృందం సభ్యులు తెలియజేయగా అధికారులు రికవరీకి ఆదేశించారు. కార్యక్రమంలో పీడీ సుధాకర్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, అంబుడ్స్‌మెన్ మధుసూదన్, పీఆర్ ఏఈ మల్లేష్‌నాయక్, ఎంపీడీఓ శివాజీరెడ్డి, ఏపీఓ మద్దిలేటి, బీఎఫ్‌టీ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

దక్షిణ కాలువకు నీరు విడుదల



దక్షిణ కాలువకు నీరు విడుదల చేసిన దృశ్యం

గార్లదిన్నె: మండలంలోని మిడ్ పెన్నార్ డ్యాం నుంచి శుక్రవారం దక్షిణ కాలువకు నీరు విడుదల చేసినట్లు హెచ్చెల్సీ ఏఈ సురేంద్ర తెలిపారు. ఈసందర్భంగా ఏఈ మాట్లాడుతూ తుంగభద్ర డ్యాంలో నీటి లభ్యత తగ్గిపోవడంతో మిడ్ పెన్నార్ డ్యాంకు రోజుకు 500 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో, సౌత్ కెనాల్‌కు 500 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో ఉందన్నారు. ప్రస్తుతం డ్యాంలో 1.4టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. ఉన్నతాధికారుల సూచన మేరకు భూగర్భజలాల పెంపు కోసం నీరు అందిస్తున్నామన్నారు.

వాటర్ ప్లాంట్ల తనిఖీ



యల్లనూరు రోడ్డులో వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేస్తున్న కమిషనర్ జి.రవి

సాక్షి ఎఫెక్ట్..

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని శుద్ధజల ప్లాంట్లను శుక్రవారం మున్సిపల్ అధికారులు తనిఖీ చేశారు. ఈనెల 15న సాక్షి దినపత్రికలో శుద్ధదోపిడీ అనే శీర్షికన కథనం ప్రచురితమైన విషయం విదితమే. స్పందించిన మున్సిపల్ కమిషనర్ జి.రవి ఆధ్వర్యంలో రెండు బృందాలు శుక్రవారం పట్టణంలోని వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయగా ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ లేకుండానే విక్రయాలు సాగిస్తున్నట్లు తేలిందని కమిషనర్ తెలిపారు. త్వరలోనే ప్లాంట్ల సీజ్ చేసే విషయమై నిర్వాహకులకు నోటీసులు జారీ చేస్తామన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

గార్లదిన్నె: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు వైఎస్సార్‌సీపీ నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ నరేంద్ర రెడ్డి తెలిపారు. బస్సుయాత్రపై జరిగే సమావేశానికి ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

ప్రజారోగ్యమే పరమావధిగా జగనన్న పాలన



వైద్యపరీక్షలు చేయించుకున్న వారికి మెడికల్ రిపోర్ట్‌ను అందిస్తున్న చైర్‌పర్సన్ భవాని

గుంతకల్లుటౌన్: ప్రజారోగ్యమే పరమావధిగా సీఎం వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్. భవాని తెలిపారు. శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య శిబిరం జరిగింది. డాక్టర్ బి.సజీవ్, చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ తస్లీమ్‌బేగం, ఈఎన్‌టీ వైద్యురాలు డాక్టర్ ఆస్మా, కంటివైద్యనిపుణులు డాక్టర్ జాన్ 260 మందికి పరీక్షలు నిర్వహించి మందులను, మెడికల్ రిపోర్ట్‌లను అందజేశారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, టీపీఎస్ అబ్దుల్‌సత్తార్, కౌన్సిలర్లు మెహరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: మండలంలోని చీమలవాగుపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. వైద్యులు కళ్యాణ్‌కుమార్,ఉషారాణి 567 మందికి పరీక్షలు చేసి మందులను అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మానాయక్, ఎంపీడీఓ రామకృష్ణ, సర్పంచు వీకే సుమతి తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు: బుక్కాపురం సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ గంగాదేవి అధ్యక్షతన నిర్వహించారు. వైద్యులు ఇంజమాం, సాయినాగశ్రీ, శివసాయి, గోపాల్ 430 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సర్పంచు లక్ష్మీదేవి, ఎంపీడీఓ వీరరాజు, హెల్త్ అసిస్టెంట్ రాము, ఎంఎల్ హెచ్‌పీ దివ్య పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: బ్రాహ్మణపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు లావణ, సుమన్‌లు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. ఎంపీడీఓ రంగారావు, తహశీల్దార్ మునివేలు, వైద్య, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

యాడికి: కోనుప్పలపాడులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రాయలచెరువు, యాడికి పీహెచ్‌సీ వైద్యాధికారులు అప్పయ్య,పరమేశ్వర్, అనంతపురం వైద్య నిపుణులు స్రవంతి, జాహ్నవి రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. మండల ప్రత్యేకాధికారి అన్నాదొర, తహసీల్దార్ అలెగ్జాండర్, ఎంపీడీఓ లక్ష్మినారాయణ, పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: స్థానిక అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. మున్సిపల్ కమిషనర్ జి.రవి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు.

గార్లదిన్నె: పెనకచెర్ల సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. సర్పంచులు బచ్చలన్న, ఉషారాణి వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ విజయభాస్కర్, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించేందుకే 'నాభూమి- నా దేశం'

తాడిపత్రి అర్బన్: ప్రజల్లో దేశ భక్తిని పెంపొందించేందుకే నాభూమి- నా దేశం కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మున్సిపల్ కమిషనర్ జి.రవి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు సమాజ సేవలో కూడా చురుగ్గా పాల్గొనాన్నారు. అమృత్ కలష్ యాత్రలో భాగంగా ర్యాలీని నిర్వహించి మట్టి, బియ్యాన్ని సేకరించారు. ఎంపీడీఓ రంగారావు, మున్సిపల్ డీఈ వెంకట సుబ్బయ్య, ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్, నెహ్రూ యువ కేంద్రం డిడిఓ శ్రీనివాసులు, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.జయమారుతి, కార్యదర్శి వై.పవన్, సభ్యులు పాల్గొన్నారు.

• సరస్వతీ నమస్తుభ్యం



గుంతకల్లులో సరస్వతీ రూపంలో దర్శనమిస్తున్న మారెమ్మ



సరస్వతీ దేవి అలంకరణలో యాడికి పెద్దమ్మ తల్లి



గుత్తిలో సరస్వతీదేవిగా దర్శనమిస్తున్న వాసవీమాత

సాక్షి నెట్‌వర్క్: దసరా శరన్నరాత్రులు తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లో వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవార్ల ఆలయాల్లో ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవార్లను ప్రత్యేక రూపాల్లో కొలువుదీర్చి విశేష పూజలు చేపట్టారు. పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గుంతకల్లులో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయానికి స్థలంను అందించిన దాత వంకదారి సోమప్ప మనవడు సోమశేఖర్ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఘనంగా సన్మానించారు



యల్లనూరులో ప్రత్యేక అలంకరణలో కన్యకాపరమేశ్వరి



తాడిపత్రిలో సరస్వతీదేవి రూపంలో రజకవీధి గంగమ్మ



గుంతకల్లులో సరస్వతీ అలంకరణలో వాసవీ అమ్మవారు



తాడిపత్రిలో సరస్వతీదేవి అలంకారంలో వాసవీకన్యకాపరమేశ్వరి



గుత్తి మండలం సేవాగఢ్‌లో సరస్వతీదేవిగా మాతా జగదాంబ

ఇస్లాంపూర్ కాలనీలో బాలుడికి డెంగీ



వివరాలు తెలుసుకుంటున్న డాక్టర్ స్వాతిలక్ష్మి

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని ఇస్లాంపూర్ కాలనీలో ఓ బాలునికి డెంగీ సోకిన ఘటన వెలుగు శుక్రవారం చూసింది. కాలనీలో అక్రమ్–3 సంవత్సరాల బాలునికి డెంగీ జ్వరం వచ్చినట్లు డాక్టర్ స్వాతి లక్ష్మి తెలిపారు. దీంతో మండల వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుతో పాటు పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో వైద్య సిబ్బంది సర్వే చేపట్టారు. సీహెచ్‌ఓ మోహన్‌రావు, సూపర్‌వైజర్లు బాషా, శ్రీధర్, పంచాయతీ సెక్రటరి సాదిక్‌వలి తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురు మట్కా బీటర్ల అరెస్ట్

గుత్తి: అనంతపురం ఎస్ఈబీ, గుత్తి సివిల్ పోలీసుల దాడిలో గుత్తి ఆర్ఎస్‌కు చెందిన ఏడుగురు మట్కా బీటర్లు శుక్రవారం పట్టుబడ్డారు. వారి నుంచి రూ. 40 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు.